W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

18-12-2025





## భద్రాచలం ఎమ్మెల్యే తెల్లంకు భారీ ఊరట

ఫిరాయింపు ఎమ్మెల పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు అంశంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారంకీలక తీర్పు వెల్లడించారు. బీఆర్ఎస్ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి కాంగ్రెస్‌లోకి ఫిరాయింపు చర్యలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని స్పీకర్ తేల్చిచెప్పారు. ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి ఫిరాయించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని, అందువల్ల వారిపై అనర్హత వేటు వేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

09

## ముచ్చటగా మూడు విడతలు

| విపక్షాలను ఉతికి ఆరేసిన మంత్రుల త్రయం! | కంచుకోటలో కారుకు క్రాష్ ల్యాండింగ్.. | ఎర్రజెండా అడ్డాలో హస్తం జోరు |
| --- | --- | --- |

ఖమ్మం బ్యూరో మహా

### పొత్తుల లెక్కలు తేలాయి.. పల్లె తీర్పు తేటతెల్లమైంది!

# ముగ్గురు మొనగాళ్లు



ఖమ్మం గడ్డ రాజకీయంగా ఎప్పుడూ ఒక అగ్నిపర్వతం. ఎప్పుడు ఎటువైపు పేలుతుందో ఎవరూ ఊహించలేరు. కానీ ఈ పంచాయతీ ఎన్నికల ఫలితాలు మాత్రం ఒక రాజకీయ విస్ఫోటనాన్ని తలపించాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా చర్చించుకునేలా కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. ఇది కేవలం సర్పంచ్ ఎన్నిక కాదు.. రాబోయే అసలు సిసలు రాజకీయ కురుక్షేత్రానికి సెమీఫైనల్. పల్లె ఓటరు నాడి పట్టుకోవడంలో ప్రతిపక్షాలు ఘోరంగా విఫలమవ్వగా, అధికార కాంగ్రెస్ తన వ్యూహాలతో విపక్షాల పునాదులను కదిలించింది.

### ఖమ్మం రాజకీయం.. కాంగ్రెస్ ఏకపక్షం!

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు విడతలుగా జరిగిన పంచాయతీ సమరంలో కాంగ్రెస్ పార్టీ అప్రతిహత విజయాన్ని అందుకుంది. మొదటి విడతలో 222 పంచాయతీలను కైవసం చేసుకుని బోణి కొట్టిన హస్తం పార్టీ, రెండో విడతలో 195 స్థానాలతో తన జోరును కొనసాగించింది. ఇక నేడు జరిగిన మూడో విడతలోనూ అదే దూకుడును ప్రదర్శిస్తూ సుమారు 210 కి పైగా స్థానాల్లో ఆధిక్యాన్ని సాధించింది. అంటే మొత్తం మూడు విడతల్లో కలిపి సుమారు 627 పంచాయతీల్లో కాంగ్రెస్ జెండా ఎగిరింది. మరోవైపు గతంలో పల్లెలను ఏలిన బీఆర్ఎస్ పార్టీ కేవలం 201 స్థానాలకే పరిమితమై కుదేలైంది. కమ్యూనిస్టులు తమ ఉనికిని కాపాడుకుంటూ 95 స్థానాల్లో విజయం సాధించగా, . స్వతంత్రులు,ఇతరులు 97 చోట్ల విజయం సాధించారు.

10



## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత మృతి

### మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తుండగా రోడ్డుప్రమాదం

పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామ పంచాయతీ ఏకగ్రీవానికి కృషి చేసిన నేత ఇకలేరు.. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు యడవల్లి రామిరెడ్డి మృతి చెందారు.

08

## హస్తం హవా

### మూడో విడతలోనూ.. కాంగి..రేస్ సింగరేణి బెల్ట్‌లో స్వతంత్రుల సత్తా!

ఉమ్మడి ఖమ్మం జిల్లా.. తెలంగాణ రాజకీయాల్లో ఎప్పుడూ ఒక ప్రత్యేక అధ్యాయం. చైతన్యానికి మారుపేరైన ఈ గడ్డపై జరిగిన మూడో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ విశ్లేషకుల అంచనాలను సైతం తలకిందులు చేశాయి.

10



## నిరాయుధంగా ఉన్న మావోయిస్టుల అరెస్టును ఖండించండి!

### కొనసాగుతున్న ప్రజాస్వామిక వాతావరణానికి, ప్రజల అభిష్టానికి ఈ అరెస్టులు ఎదురుదెబ్బ!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ యు మండలంలోని కకర్ బుడ్డీ, బాజ్జీపేట గ్రామాల పరిసరాల్లో నిరాయుధంగా ఉన్న మావోయిస్టుల అరెస్టును ఖండించండి అని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరు న తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ బుధవారం లేఖను విడుదల చేసింది.

02

# మా బతుకులు మారనప్పుడు.. మీకెందుకు ఓటెయ్యాలి?

- రెండు దశాబ్దాల చీకటి బతుకులకు నిరసనగా ఎన్నికల బహిష్కరణ
- మా సమస్యలు తీరాకే ఓటు
- కొత్త మేడేపల్లిలో పోలింగ్‌ను అడ్డుకున్న గిరిజన బిడ్డలు





**ఖమ్మం బ్యూరో, మహా:** ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత బలమైన ఆయుధం ఓటు. తమ తలరాతలను మార్చే నాయకులను ఎన్నుకునే అద్భుత అవకాశం అది. కానీ, దశాబ్దాలు గడుస్తున్నా తమ బతుకు చిత్రంలో ఏమాత్రం మార్పు రాకపోవడం, కనీసం భారత పౌరులుగా గుర్తింపు కూడా లభించకపోవడంతో ఆ ఓటు హక్కునే నిరసన అస్త్రంగా మలుచుకున్నారు ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలోని గిరిజనులు. ప్రభుత్వాల తీరుపై విసిగిపోయిన కొత్త మేడేపల్లి ఆదివాసీలు ఎన్నికలను బహిష్కరించి వ్యవస్థపై తమ ఆగ్రహాన్ని వెలిగక్కారు.ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కొత్త మేడేపల్లి గ్రామంలో ఆదివాసీల ఆవేదన కట్టలు తెంచుకుంది. ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రాలకు వెళ్ళాల్సిన కాళ్ళు, నిరసన బాట పట్టాయి. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు, తమకు న్యాయం జరిగే వరకు ఓటు వేసే ప్రసక్తే లేదంటూ అక్కడి గిరిజన కుటుంబాలు భీష్మించుకు కూర్చున్నాయి. గత 20 ఏళ్లుగా అటవీ ప్రాంతంలోనే నివాసం ఉంటున్న తమను అటు పాలకులు, ఇటు అధికారులు పూర్తిగా విస్మరించారని వారు కన్నీటి పర్యంతమయ్యారు. అడవి తల్లే దిక్కని బతుకుతున్న తమకు నాగరిక ప్రపంచంలో కనీస గుర్తింపు లేకుండా చేశారని వారు ఆరోపించారు.ముఖ్యంగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు వంటి అత్యవసర పత్రాలు లేకపోవడంతో తాము పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని గిరిజనులు వాపోయారు. ఆధార్ లేకపోవడంతో ఏ ప్రభుత్వ పథకానికి అర్హత లేకుండా పోతోందని, రేషన్ అందక ఆకలితో అలమటిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కుల ధ్రువీకరణ పత్రాలు లేక తమ పిల్లల చదువులు అర్ధాంతరంగా ఆగిపోతున్నాయని, వారికి భవిష్యత్తు లేకుండా పోతోందని తల్లులు కన్నీరుమున్నీరయ్యారు. తాము ఈ దేశంలో భాగం కాదా? తమకు పౌరసత్వ హక్కులు లేవా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.తమ సమస్యల పరిష్కారం కోసం గతంలో అనేకమార్లు అధికారుల కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగామని, వినతి పత్రాలు ఇచ్చి చేతులు నొప్పులు పుట్టాయే తప్ప, అధికారులు తమ గోడును పట్టించుకోలేదని వారు మండిపడ్డారు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులు, ఆ తర్వాత తమ ముఖం కూడా చూడరని విమర్శించారు. దశాబ్దాలుగా తమను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని, తమ బతుకులు బాగుపడాలనే చిత్తశుద్ధి ఎవరికీ లేదని గ్రహించే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అధికారులు వచ్చి తమకు న్యాయం చేస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చేంతవరకు, లేదా తమ చేతికి గుర్తింపు కార్డులు అందేంతవరకు పోలింగ్ ప్రక్రియలో పాల్గొనేది లేదని గిరిజన కుటుంబాలు తేల్చిచెప్పాయి. ఫలితంగా గ్రామంలోని గిరిజనులంతా ఏకమై పోలింగ్‌కు దూరంగా ఉంటూ, తమ నివాసాల వద్దే నిరసన వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో స్థానిక అధికారులు, రాజకీయ నాయకుల్లో కలవరం మొదలవగా, గిరిజనుల ఐక్యత చర్చనీయాంశంగా మారింది.

# పల్లె పోరులో ఉద్రిక్తత... ఇరు వర్గాల మధ్య ఘర్షణ

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం బద్దూ తండా గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి తెలంగాణ పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో గ్రామంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గంగారం దొంగ ఓట్లు వేస్తున్నారని ఆరోపిస్తూ ఓ యువకుడిని ఆగ్రహానికి గురై చేయి చేసుకోవడంతో ఈ ఘర్షణ చోటుచేసుకుంది టేకులపల్లి పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్నారు టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ ఎస్సై రాజేందర్ అదుపులోకి తీసుకున్నరు



# తీగల వంతెన పనులు వెంటనే పూర్తి చేయాలి

**ఖమ్మం, మహా:** నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలో గల కాల్వ ఒడ్డు మున్నేరు పై నిర్మిస్తున్న తీగల వంతెన పనులు వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల (ఆర్జేసీ)కృష్ణ డిమాండ్ చేశారు.పార్టీ త్రీ టౌన్ నాయకుల సమావేశం బుదవారం స్థానికంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు అయిన వంతెన నిర్మాణం నేటికీ పూర్తి కాకపోవడం శోచనీయం అన్నారు.దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వంతెన పూర్తి కాకపోవడంవల్ల బ్రిడ్జి పై రాకపోకలు సాగక వాహన చోదకులు చుట్టూ తిరిగి కరుణగిరి బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించాల్సి వస్తుందని తెలిపారు.దీంతో కరుణగిరి బ్రిడ్జి పై ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని మండిపడ్డారు.అదేవిధంగా వరదలు తగ్గినా నేటికీ చెప్టా ను నిర్మించక పోవడం లోనే అధికారుల పనితీరు స్పష్టం అవుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే మున్నేరు పై ప్రత్యామ్నాయ మైన చెప్టా ను నిర్మించాలని డిమాండ్ చేశారు.లేనియెడల త్రీ టౌన్ బిఆర్ ఎస్ ఆద్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్ రావు,పార్టీ నాయకులు కనకం భద్రయ్య, రుద్రగాని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు



# డ్రోన్ ద్వారా లాభదాయక వరి సాగు



**భద్రాద్రి బ్యూరో, మహా:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ ద్వారా విత్తనాలు మందులు పిచికారి చేయడంతో లాభదాయకమైన వరి సాగు చేయవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామంలో డ్రోన్ సాంకేతికత ద్వారా నేరుగా వరి విత్తనాలు వెదజల్లే ప్రక్రియను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతో లాభదాయకంగా వరి సాగు చేయవచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా వరి విత్తనాలను నేరుగా వెదజల్లడం, అలాగే గడ్డి మందులు పురుగుమందులను పిచికారీ చేయడం ద్వారా కూలీ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా సమయం ఆదా కావడంతో పాటు పంట స్థాపన సమానంగా జరిగి మంచి దిగుబడులు సాధించవచ్చని ఆయన అన్నారు. రైతులు ఈ విధమైన ఆధునిక పద్ధతులను స్వీకరించి వ్యవసాయంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి.భరత్ మాట్లాడుతూ డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే విధానంలో సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ విత్తనాలు సరిపోతాయని దీంతో విత్తన వ్యయం తగ్గుతుందని వివరించారు. ఈ విధానం ద్వారా సాగు ఖర్చులు కూడా గణనీయంగా తగ్గడంతో పాటు రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే ప్రత్యక్ష ప్రదర్శనను వీక్షించి ఈ ఆధునిక సాంకేతికత ప్రయోజనాలపై అవగాహన పొందారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రోన్ వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం రైతుల్లో ఆధునిక సాంకేతికతపై నమ్మకాన్ని పెంచి, తక్కువ ఖర్చుతో లాభదాయకమైన వరి సాగుకు దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి.శివ, ఏడిఏ తాతారావు, శంకర్, సోంపల్లి గ్రామానికి చెందిన అధికారులు సిబ్బంది అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత ఎన్నికలు ప్రశాంతం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మూడవ విడత లో 88.84 శాతం పోలింగ్ నమోదు
- మూడవ విడతలో 2,16,765 మంది తమ ఓటు హక్కు సద్వినియోగం

**ఖమ్మం, మహా:** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూబిమూడవ విడతలో భాగంగా ఏడు మండలాల పరిధిలో 168 గ్రామ పంచాయతీలకు, 1372 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 88.84 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 27.45 శాతం, 11 గంటలకు 60.84 శాతం, 1 గంట వరకు 86.65 శాతం పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలో మూడవ విడత 88.84 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. మూడవ విడత పోలింగ్ నిర్వహించిన ఏన్కూర్ మండలంలో 89.50 శాతం, కల్లూరు మండలంలో 90.72 శాతం, పెనుబల్లి మండలంలో 88.98 శాతం, సత్తుపల్లి మండలంలో 87.36 శాతం, సింగరేణి మండలంలో 87.29 శాతం, తల్లాడ మండలంలో 88.14 శాతం, వేంసూర్ మండలంలో 90.63 శాతం పోలింగ్ నమోదైందని, మొత్తం 2 లక్షల 43 వేల 983 మంది ఓటర్లకు గాను 2 లక్షల 16



వేల 765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని, మొత్తంగా మూడవ విడతలో 88.84 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్ అన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తల్లాడ మండలం పినపాక జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది,టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించిన సీపీఎం

**బూర్గంపహాడ్ మహా:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, "వీబీజీఆర్ జామ్" పేరుతో కొత్త బిల్లును కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిందని, ఆ విధానాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయని సీపీఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేరుతోనే కొనసాగాలని, ఆ పేరును తొలగించి చట్టాన్ని రద్దు చేయాలనే కుట్రలను మోడీ ప్రభుత్వం పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు ప్రతి ఒక్కరికీ అందడం లేదని, పని చేసినా సరైన వేతనాలు సమయానికి చెల్లించడం లేదని ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు.ఈ పరిస్థితుల్లో ఇప్పుడు పూర్తిగా ఉపాధి హామీ పథకానే లేకుండా చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం దెబ్బతీసే విధంగా చర్యలు చేపడుతోందని ఆయన విమర్శించారు. ఇది గ్రామీణ కార్మికుల జీవన హక్కులపై నేరుగా దాడి చేయడమేనని తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న లక్ష్మణ్ నాయక్ కుటుంబ సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రం టేకులపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం జరిగిన మూడో దఫా ఎన్నికల్లో టీజీ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, జి ఎల్ ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్కుటుంబ సమేతంగా కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు చాలా విలువైనదని లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. అంతేకాకుండా దేశ పురోగతికి గ్రామ అభివృద్ధికి పంచాయతీ ఎన్నికలు చాలా ముఖ్యమైనవని ఆయన వివరించారు.

## లింగారంతండా సర్పంచ్‌ని అభినందించిన మంత్రి పొంగులేటి

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని లింగారంతండా పంచాయతీకి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించిన బానోతు పుష్పరవి దంపతులను, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాగా, ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దంపతులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. కష్టపడి పనిచేసి పంచాయతీ బోర్డును సాధించారని, అందుకు సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ గుగులోతు వేణు, వార్డు సభ్యులను, కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అభినందించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పనిచేయాలని సూచించారు. అన్ని పనులు పూర్తి చేస్తామని హామీనిచ్చారు. నిజాయతీగా, నిబద్ధతగా ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 25 ఏళ్ల తరువాత మంగాపురం కాంగ్రెస్ కైవసం



**నేలకొండపల్లి, మహా:** పంచాయతీ లో పాగా వేసేందుకు కాంగ్రెస్ గత 25 ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు 25 ఏళ్ల తరువాత వారి కల నెరవేరింది. జిల్లాలోనే అతి పెద్దదైన మంగాపురం తండా ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది....ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా గత 25 ఏళ్ల గా కూటమి మూడు పర్యాయాలు, రెండు పర్యాయాలు బీఆర్ఎస్ విజయం సాధించారు. గత 25 ఏళ్లగా కాంగ్రెస్ పంచాయతీ ని కైవసం చేసుకోవాలని ప్రతీ ఎన్నికలలో పోటీ చేస్తుంది. వివిధ కారణాల వలన కాంగ్రెస్ ఓటమి చూస్తుంది. కానీ ఈ ఎన్నికను రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి 25 ఏళ్ల కోట ను కూల్చేసి... కాంగ్రెస్ విజయం సాధించారు. తాజా గా జరిగిన ఎన్నికలలో తాజా మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్ సతీమణి విజయ ను బరిలోకి దింపారు. కాంగ్రెస్ అభ్యర్ధి గా ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సతీమణి అశోక్ రాణి లు తలపడ్డారు.పంచాయతీ పోరు లో కాంగ్రెస్ అభ్యర్ధి అశోక రాణి 139 ఓట్ల మెజార్టీ సాధించారు. స్థానిక నాయకులు సమన్వయం గా పని చేసి 25 ఏళ్ల కోట పై జెండా ఎగరవేయటంతో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తల ఆనందం కు హద్దులు లేవు...ఈ సందర్భంగా నూతన సర్పంచ్ అశోక్ రాణి మాట్లాడారు... తన గెలుపు కోసం అహర్నిషలు శ్రమించిన ప్రతీ కార్యకర్త ముఖ్యంగా మంత్రి శ్రీనివాసరెడ్డి, దయాకర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

## గ్రామాల్లో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

**కూసుమంచి, మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచిన ప్రజా ప్రతినిధులను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శాలువ కప్పి, స్వీట్లు తినిపించి మంత్రి అభినందనలు తెలిపారు. అలాగే ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను కూడా అభినందిస్తూ... గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# మూడో విడత పోలింగ్ ప్రశాంతం



**కొత్తగూడెం, మహా:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు భద్రాద్రి జిల్లాలో బుధవారం నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన విస్తృత ఏర్పాట్లు, భద్రతా చర్యల కారణంగా పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు.ఈ మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడింది. జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో మొత్తం 84.67 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 37,231 ఓట్లు పోలవగా ఇది 21.27 శాతం పోలింగ్‌గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్ ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు.మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీదేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రి బ్యాలెట్ పేపర్లను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్యగా సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ పోలీసు శాఖ ఎన్నికల అధికారుల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు మధ్య సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉపయోగించిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, సంబంధిత రికార్డులు అన్నింటినీ నిబంధనల ప్రకారం సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశించారు.

## మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ ఆహ్వానం



**కూసుమంచి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో 20వ తేదీ శనివారం నిర్వహించే యూనియన్ జిల్లా మహాసభలకు కచ్చితంగా హాజరవుతానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంఘం నేతలకు హామీనిచ్చారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూనియన్ నేతలు మంత్రికి బుధవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రికలో భాగంగా పేర్కొన్న జర్నలిస్టుల డిమాండ్లను పరిశీలించారు.అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో జర్నలిస్టుల కుటుంబాలకు పూర్తి స్థాయి ఉచిత వైద్యం అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని... ఇలా పలు రకాల డిమాండ్లను టీడబ్ల్యూజేఎఫ్ ఆహ్వానపత్రికలో పొందుపరిచింది. వీటిపై మహాసభల సందర్భంగా స్పష్టమైన ప్రకటన చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ బృందం కోరింది. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని ఆహ్వానించిన యూనియన్ బృందంలో జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, నాయకులు దువ్వా సాగర్, కూరాకుల గోపీ, మధుప్రియ, జానీపాషా, పెండ్ర అంజయ్య, వీ6 కర్ణ, ఇమ్మడి సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఐటీసీ కార్మికులకు న్యాయం చేయాలి



**బూర్గంపహాడ్ మహా** బూర్గంపాడు మండలం సారపాక కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా నియోజకవర్గ మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దుగ్గంపూడి వెంకటరెడ్డి మాట్లాడుతు...ఇటీవల ఐటీసీ కర్మాగారంలో జరుగుతున్న పర్మినెంట్ పారదర్శనంగా జరగటం లేదని పలువురు లంచాల కింద 20 నుండి 30 లక్షలు వసూలు చేస్తున్నట్టుగా ఆరోపణలు వస్తున్నాయని, కాంట్రాక్ట్ కార్మికు న్యాయం చేయాలని కోరుతున్నారు. కార్మికుల హక్కులను హరిస్తే ఊరుకునేది లేదని చట్టపరంగా కార్మిక హక్కులు వారికి కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి న్యాయం చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక వేతన ఒప్పందం చేయాలని డిమాండ్. ఈ ప్రాంతంలో పనిచేసే కాంటాక్ట్ కార్మికులకు స్థానికుల పిల్లలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఐటిసి యాజమాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## కార్మికుడిని పరామర్శించిన టిబిజికెయస్ నాయకుడు



**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోవిధులకు హాజరవుతున్న క్రమంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైె కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేపియుజి గని రెస్క్యూ స్టేషన్ కార్మికుడు కోటేశ్వరరావును మణుగూరు ఏరియా టిబిజికెయస్ వైస్‌ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు బుధవారం పరామర్శించారు. కార్మికుడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయగా.. కుడికాలుకు చిటికెన వేలు ప్రక్కన రెండు చోట్ల గాయాలు కాగా, ఎడమ చేయి షోల్డర్ పై భాగంలో గాయమైనట్లు క్షతగాత్రుడు కోటేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం వైద్యులు చికిత్స అందిస్తున్నారని, ఆరోగ్యం మెరుగుపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు నాగలి మాట్లాడుతూ.. కార్మికులు విధులకు రాకపోకలు సాగించే రహదారిపై ఇసుక, కంకరలు పోయడం, ట్రక్కులు, కంకర మిషన్లు నిలపడం వల్ల విశాలంగా ఉండే రహదారి ఇరుకుగా మారి తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు. కార్మికులు వాహనాలపై విధులకు వెళ్లే సమయంలో వేగ నియంత్రణ పాటించడంతో పాటు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో టిబిజికెయస్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పీకేఓసీ–2 డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికే కేటాయించాలి



**మణుగూరు, మహా:** మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2 డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను ప్రైవేటు సంస్థలకు కేటాయించకుండా పూర్తిగా సింగరేణికే కేటాయించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. ఈ బొగ్గు బ్లాక్‌ను అదానీ, మెగా కృష్ణారెడ్డి, ఏఎంఆర్, జెన్కో తదితర ప్రైవేటు కంపెనీలు వేలంలో దక్కించుకునేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణికి తలమానికమైన మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌లో అపారమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, ఈ కారణంగానే ప్రైవేటు సంస్థలు టెండర్లలో పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఈ బ్లాక్ ప్రైవేటు పరమైతే మణుగూరు ఏరియాతో పాటు సింగరేణి సంస్థకు, అలాగే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలను, ట్రేడ్ యూనియన్లను కలుపుకొని ఐక్య కార్యాచరణతో ముందుకు సాగుతూ ఈ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే దక్కేలా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాధ్యతగల గుర్తింపు కార్మిక సంఘంగా ఈ ఉద్యమానికి పిలుపునిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు అందరూ ఈ పోరాట కార్యక్రమంలో పాల్గొని సంస్థను రక్షించుకోవాలని వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కొరివి రాజ్ కుమార్, మణుగూరు ఏరియా సెక్రటరీ రాంగోపాల్, ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ వైస్ సర్పంచ్ లను అభినందించిన ఎమ్మెల్యే ఆదినారాయణ



**దమ్మపేట ,మహా :** దమ్మపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో సంచలన విజయం నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పగడాల రమాదేవి ,ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడిన ఆంగోత్ శ్రీనివాసరావులను దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ నివాసంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ,ఆలపాటి రామచంద్రప్రసాద్ బుధవారం శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలపాటి మాట్లాడుతూ దమ్మపేట సర్పంచ్ స్థానం కాంగ్రెస్ పార్టీ దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఇది కార్యకర్తల్లో మనోబలాన్ని ఉత్సాహాన్ని నింపిందన్నారు. రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా మండల వ్యాప్తంగా అఖండ విజయం సాధించే దిశగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. అదే విధంగా మండల వ్యాప్తంగా నూతనంగా సర్పంచ్ లుగా ఎన్నుకోబడ్డ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామాభివృద్ధి కోసం నూతన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ నూతన పద్ధతులను ఆచరిస్తూ సమగ్ర గ్రామాభివృద్ధికి పాటుపడాలనీ సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్న శెట్టి చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.వి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు ఢీ కొని వ్యక్తి మృతి



**చింతకాని, మహా:** బుధవారం 17 .12.2025 న 11 గంటల ముందు ఒక గుర్తు తెలియని పురుషుడు వయసు అందాజ 50 సంవత్సరములు గల వ్యక్తి ఖమ్మం పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ల మధ్యన ఖమ్మం నంబర్. 491 / 30 దిగువ లైన్ ట్రాక్ ప్రక్కన చనిపోయి ఉన్నాడు .అతని వద్ద అడ్రస్ కు సంబంధించిన ఎలాంటి ఆధారములు లభించలేదు మృతుని ఎత్తు 5.5, నలుపు చాయ, నలుపు తెలుపు వెంట్రుకలు, మధ్య మధ్యస్థదేహం కలిగి ఉన్నాడు. మృతని శరీరంపై గోధుమ, బూడిద, బ్లూ ,రంగుల నిండు చేతుల షర్టు. బ్లూ మరియు నలుపు రంగు గల గళ్ళ లుంగి ,ఒక్కపొడి రంగు డ్రాయరు, ఆకుపచ్చ పింక్, రంగు ల తువాల ధరించి ఉన్నాడు. మృతుడు ఏదైనా పనికి వెళ్ళుతూ పట్టాలు దాటుతూ ప్రమాదవశాత్తు ఏదో గుర్తుతెలియని రైలు బండి చే ఢీ కొనబడి మరణించినట్లుగా కనబడుచున్నది. మృతదేహమును ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించుటకుగాను అన్నం ఫౌండేషన్ అధినేత అన్నం శ్రీనివాసరావు కి సమాచారం ఇవ్వగా వారు, వారి సిబ్బందితో వాహనము తీసుకొని ప్రమాద స్థలమునకు వచ్చి శవమును వారి వాహనము ద్వారా ప్రభుత్వాసుపత్రి ఖమ్మం నకు తరలించనైనది. కే. శ్రీనివాసరావు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దే భాద్యత సర్పంచ్‌దే



**దమ్మపేట ,మహా:** మేజర్ గ్రామపంచాయతీ ,దమ్మపేట ను అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళుతూ , ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దే భాద్యత నూతన సర్పంచ్ లపై ఉందని రాష్ట్ర గృహనిర్మాణ ,సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికార పార్టీకి అత్యంత కీలకమైన మేజర్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పగడాల రమాదేవి బుధవారం ఖమ్మంలోని మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. చనతోపాటు గా విజయపతాకం ఎగురవేసిన వార్డు సబ్యులను ,మండల నాయకుల ను వెంట తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి ని ,ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు ను ,మిగతా వార్డు సబ్యులను శాలువాతో సత్కరించారు. ఎన్నికలు జరిగిన తీరును ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి కేవలం సర్పంచ్ పరిపాలనా దక్షతపైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. మీకోసం ఎప్పటికప్పుడు స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచనలు ,సలహాలు ,సహకారాన్ని తీసుకుంటూ అభివృద్ధి పదంలో ముందుకు సాగిపోవాలని ఆకాంక్షించారు. రేపు వచ్చే జడ్పీటీసీ ,యంపిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ సత్తా చాటాలని కోరారు. స్థానికంగా పార్టీ బలోపేతం ఐనప్పుడే అదిష్టానం ఉత్సాహంగా మరి కొన్ని సేవలను అందించడానికి తోడ్పాటు కలిగిస్తుందన్నారు. దాదాపు 7000 మంది ఓటర్లు కలిగిన మేజర్ పంచాయతీ పలువురు కి ఆదర్శంగా నిలవాలని సూచించారు. దమ్మపేట ప్రజలపై తనకు ఎప్పుడూ ప్రేమ కలిగి ఉంటామని , ప్రత్యేకతకు మారుపేరని కొనియాడారు. మంత్రిని కలిసిన వారిలో మండల నాయకులు చిన్నశెట్టి యుగంధర్ ,యువనాయకులు చామర్తి గోపిశాస్రి ,పగడాల రాంబాబు , జెట్టి ,వార్డు సబ్యులు చాట్ల శ్రీనివాస్ ,బత్తుల సాయి ,దాసరోజు సరిత ,కుమారి ,పద్మ ,నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

# పూలే విగ్రహ స్థాపనకు సింగరేణి ఉద్యోగుల సంఘం వినతి



**మణుగూరు, మహా :** మణుగూరు పీవీ కాలనీలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని స్థాపించాలని సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం వినతి చేసింది. సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం మణుగూరు ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు ఏరియా ఎస్ఓ టు జిఎంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి సమాజ సంస్కరణ, విద్యా వ్యాప్తి, మహిళా సాధికారత, సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని పేర్కొన్నారు. ఆయన విగ్రహం స్థాపన వలన ఉద్యోగులు, యువత, విద్యార్థులకు ప్రేరణ లభించడంతో పాటు సమానత్వం, న్యాయం వంటి విలువలు మరింత బలపడతాయని తెలిపారు. ప్రస్తుతం మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం శాశ్వతంగా అందుబాటులో లేకపోవడం వల్ల ప్రతి సంవత్సరం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను వేర్వేరు ప్రదేశాల్లో నిర్వహించాల్సి వస్తోందని, దీని కారణంగా అనేక అసౌకర్యాలు ఎదురవుతున్నాయని సంఘం వివరించింది. ఒక నిర్దిష్ట ప్రదేశంలో విగ్రహం స్థాపన జరిగితే కార్యక్రమాలను గౌరవప్రదంగా, సక్రమంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని అభిప్రాయపడింది. దీనిపై స్పందించిన మణుగూరు ఏరియా ఎస్ఓ టు జిఎం శ్రీనివాస్ చారి మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు అంశాన్ని జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం కేంద్ర కమిటీ సభ్యులు, ప్రాంతీయ కమిటీ సభ్యులు, పలువురు సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత



**పినపాక,మహా:** అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాధం వంట సామగ్రి,నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు.పినపాక సర్పంచ్ అరిగెల అలివేలు చేతుల మీదుగా ఈ వితరణ అందజేశారు. కాగా మండల కేంద్రం పినపాక గ్రామంలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఓ ఇల్లు దగ్ధమైన విషయం విధితమే.ఈ నేపథ్యంలో ఆ ఇంటిలో నివాసం ఉంటున్న చేరాల సాయి కుమార్ కు సంబంధించిన గృహప్రకరణాలు, వంట సామాగ్రి, దుస్తువులు దగ్ధమయ్యాయి.తొలుత ఈ విషయం తెలుసుకున్న గొడిశాల రామనాధం, స్థానిక సర్పంచ్ అలివేలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కొడిరెక్కల సాయి కుమార్,కాంగ్రెస్ పార్టీగ్రామ నాయకులు గొట్టెముక్కల స్వతంత్ర రెడ్డి,వైఎస్ ఆర్,సతీష్,దస్తగిరి,యూత్ నాయకులు శ్రీను,ఉపేందర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్–ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం

**మణుగూరు, మహా:** మణుగూరు మండలం సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్‌లతో పాటు 15వ వార్డు సభ్యుడు మూన్ తిరుమలను వాసవి నగర్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. బుధవారం వాసవి నగర్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నూతన ప్రజాప్రతినిధులను శాలువాలు పూల బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారంతో సమితి సింగారం గ్రామపంచాయతీని సమస్యలేని పంచాయితీగా అభివృద్ధి పథంలో నడిచే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి, బొజ్జా త్రిమూర్తులు, భాగం రవి, ఎస్కె అబ్దుల్లా పాల్గొన్నారు. అలాగే వాసవి నగర్ కమిటీ సభ్యులు కత్తి రాము, నరసింహారావు, అరవిందు కుమార్, ప్రభాకర్, మురారి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తెలుగుదేశం పార్టీ మద్దతుగా నిలిచిన మూడు గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు



**తల్లాడ, డిసెంబర్, 17 ( మహా):–** మండల పరిధిలో ,రామచంద్రాపురం కొత్త వెంకటగిరి, వెంగన్నపేట, గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తోట రామారావు సర్పంచిగా78 ఓట్లు మెజార్టీతోని గెలుపొందారు కొత్త వెంకటగిరి సర్పంచ్ అభ్యర్థి దీవె ల వెంకటేశ్వరావు,550 ఓట్లతో విజయం సాధించారుబిల్లుపాడు పంచాయతీ సర్పంచ్ఎలుక కృష్ణవేణి,విజయం డంక మోగించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులకుజక్కంపూడి కృష్ణమూర్తి ఆశీస్సులతో మేము ఈ విజయాన్ని సాధించామని కాంగ్రెస్పార్టీ అండగా నిలిచినజక్కంపూడి కిషోర్ , మూడు గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నుండి వచ్చే నిధులను సక్రమంగా నిర్వహిస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రెగల రామారావు, శ్రీనివాసరావు, సామినేని రామ్ అప్పారావు, గిరిశాల సత్యనారాయణ, నాగేశ్వరరావు, వజీర్ ,లక్ష్మయ్య, బేగ్ నాగుల్ మేరా, తెలుగుదేశం పార్టీ నాయకుడు నారపోగు ప్రసాద్ బాబు, రాంబాబు, శరత్ బాబు, గ్రామ ప్రజలందరికీ మూడు గ్రామాల ప్రజలు భారీ ఎత్తు మెజార్టీ అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

## సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం నాగమణికి ఆర్థిక సాయం



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల విద్యావనరుల కేంద్రంలో అటెండర్ గా గత 15 సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తున్న నాగమణికి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా సంఘం తరపున బుధవారం 31,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చందుబట్టు మాట్లాడుతూ గత నెలలో విధి నిర్వహణలో భాగంగా ఆఫీస్ కి వస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగిందని ఆపరేషన్ కి దాదాపు రెండు లక్షలు ఖర్చు అయిందని తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో భాగంగా ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే వారికి హెల్త్ కార్డ్ ఉండేదని ఆమెకు ఆర్థిక భారం తగ్గేదని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నాగమణి కి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిద్దు, మహిళా అధ్యక్షురాలు తులసి, నాయకులు మోహన్, రామకృష్ణ, కుమారి, నరేష్ పాల్గొన్నారు.

## గ్రామంలో దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుందాం



**బూర్గంపహాడ్ మహా:** రాబోయే మూడు సంవత్సరాలలో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేత దశలవారీగా ఇల్లు మంజూరు చేయించుకొని నిర్మించుకుందామని ఉప్పుసాక నూతన సర్పంచ్ వర్స మంగమ్మ అన్నారు. మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన కొర్స గాంధీ, గుగులోత్ నాగేశ్వరావుల ఇళ్ల నిర్మాణ స్లాబ్ పనులను బుధవారం ఆమె కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు తెచ్చి గ్రామ అభివృద్ధికి బాటలు వేద్దాం అని అన్నారు. ఇప్పటికే 33 ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు మంజూరు చేశారని వాటిలో కొన్ని పూర్తి కావడం మరికొన్ని నిర్మాణ దశలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కందుల రాంబాబు ,సీనియర్ నాయకులు వర్స లక్ష్మయ్య ,ఎడమ రామారావు, ఉపాధ్యక్షులు కొర్స వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కొర్స వెంకట్, సోడే చంటి, తాటి దానియేలు, పట్టాభి, జారే లక్ష్మయ్య, ముర్రం రాంబాబు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో నారపోగు వెంకట్



**తల్లాడ మహా:** మండల కేంద్రంలో గొల్లగూడెం గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అందరూ నాకు సహకరించినందుకు కృతజ్ఞతలు గొల్లగూడెం ప్రజలు ఈ నమ్మకంతో నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించారు నేను ఎన్నికల్లో చేసిన వాగ్దానాన్ని దైవసాక్షిగా నిర్వాచగలరు, వారికి మద్దతుగా నిలిచిన వారికి మద్దతుగా నిలిచిన దంపతులకు మద్దతుగా నిలిచిన గ్రామ ప్రజలు వారికి ఒక పట్టణం పట్టడం జరిగిందని ఈ ఒక్క విజయాన్ని ప్రజలకే అంకితం చేస్తూ గ్రామ ప్రజలు ఎన్నుకున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్న సర్పంచ్ అభ్యర్థి సర్పంచ్ , వార్డు నెంబర్లకు ఈ ఎన్నికల్లో గెలుపుకు ముఖ్య కారుకులు నారపోగు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కీలక పాత్ర పోషించిన గ్రామ ప్రజల అంత సపోర్ట్ తోనే మంచి విజయం సాధించిన గ్రామానికి మంచి పనులు చేకూర్చానని గ్రామ ప్రజలకు అండగా నిలుస్తానని వారు చెప్పడం జరిగింది.

# నిరాయుధంగా ఉన్న మావోయిస్టుల అరెస్టును ఖండించండి!

**తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామిక వాతావరణానికి, ప్రజల అభిష్టానికి ఈ అరెస్టులు ఎదురుదెబ్బ!**

**మావోయిస్టుఅధికార ప్రతినిధి జగన్ పేరున తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ లేఖ విడుదల**

**చర్ల, మహా:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ యు మండలంలోని కకర్ బుడ్డీ, బాజ్జీపేట గ్రామాల పరిసరాల్లో నిరాయుధంగా ఉన్న మావోయిస్టుల అరెస్టును ఖండించండి అని మావోయిస్టుఅధికార ప్రతినిధి జగన్ పేరు న తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ బుధవారం లేఖను విడుదల చేసింది. తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామిక వాతావరణానికి, ప్రజల అభిష్టానికి ఈ అరెస్టులు ఎదురుదెబ్బ అని ఆ లేఖ లో పేర్కొన్నారు. ఫాసిస్టు బీజేపీ రూపొందించిన కగార్ యుద్ధానికి మద్దతునివ్వొదని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం, ఇతర ప్రతిపక్ష పార్టీలు, సంఘాలు తెలంగాణలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందు నుండి కొనసాగుతున్న ప్రశాంత వాతావరణాన్ని కొనసాగేందుకు వీలుగా ఆందోళనలు చేపట్టండి అని మావోయిస్టు తెలంగాణ పార్టీ పిలుపు నిచ్చారు. అసిఫాబాద్ జిల్లాలో కొద్దిరోజుల నుండి మావోయిస్టు పార్టీ కార్యకర్తలను పట్టుకునేందుకు అక్కడి జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు సిర్పూర్(యు) మండలంలోని కకర్ బుడ్డీ, బాజ్జీపేట గ్రామాల పరిసరాల్లో నిరాయుధంగా ఉన్న మా సహచరులను 16 మందిని అరెస్టు చేశారు. ఇందులో ఇద్దరు గ్రామస్తులున్నారు. ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్న శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించెందుకే ఈ చర్యలకు పాల్పడుతున్నారు. ఈ అరెస్టులను ఖండిస్తున్నాం. అరెస్టు అయిన వారిని వెంటనే కోర్టుల హాజరు పర్చాలని కోరుతున్నాము. ఇటువంటి చర్యలను అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు ఖండించాలని, తెలంగాణలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు వీలుగా ఉద్యమించాలని పిలుపునిస్తున్నాము. కేంద్రంలోని ఆర్.ఎస్.ఎస్ –బీజేపీ ఫాసిస్టు పార్టీ కేవలం కొద్దిమంది కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దేశంలో మనువాది కుల వ్యవస్థతో కూడిన సామాజిక నిర్మించేందుకు ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగిస్తోంది. దానిలో భాగంగానే మావోయిస్టు ముక్త్(దేశంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీలను, భావజాలంను లేకుండా చేయడం),






ప్రతిపక్ష ముక్త్ లక్ష్యంతో కగార్ యుద్దాన్ని అమలు చేస్తుంది. ఆరెస్సెస్–బీజేపీలు దేశంలో మనువాది కుల వ్యవస్థతో కూడిన సామాజిక వ్యవస్థను నిర్మించేందుకు రూపొందించుకున్న విధానాలను కొనసాగించకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ నినాదాలతో దేశంలోని అన్ని పార్టీలను నిర్వీర్యం, నిర్మూలన చేసే పథకంతో ముందుకు పోతున్నది. ఎలక్షన్ కమీషన్, కోర్టులు, సీబీఐ, ఎన్ఐఏ ఇతర రాజ్యాంగ సంస్థలను, వ్యవస్థలను తన కంట్రోల్ లో పెట్టుకొని పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పాతర వేసింది. దానికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణ. కాబట్టి నేడు ఆర్.ఎస్.ఎస్–బీజేపీలు దేశంలో అత్యంత ప్రమాదకరమైన శక్తులుగా నిరూపితమైయ్యాయి. వారు కొనసాగిస్తున్న ఆర్థిక పాలసీలు కార్పొరేట్ల ప్రయోజనాలకు మాత్రమే. వారు తెస్తున్న పాలసీలు, చట్టాలు దేశంలోని ప్రజలకు, పార్టీలకు, సంఘాలకు అన్ని వర్గాలకు ప్రమాదకరమే. కాబట్టి అందరూ ఏకమై ఆర్.ఎస్.ఎస్–బీజేపీ లకు వ్యతిరేకంగా పోరాడాలని ఆ లేఖ లో పిలుపునిచ్చారు.

# భద్రాచలంలో మరో వ్యక్తి దారుణ హత్య

**భూర్గంపాడు (భద్రాచలం), మహా:** మద్యం మత్తులో దుండగులు కత్తులతో ఓ వ్యక్తిపై దాడి చేసి హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రవి వర్మ అనే వ్యక్తిపై మంగళవారం మధ్యాహ్నం కొందరు యువకులు చర్ల రోడ్డు ప్రధాన రహదారిపై కొత్తలతో దాడి చేశారు తీవ్ర రక్తస్రావంతో రోడ్డు మీదే కుప్పకూలిన రవి వర్మను అక్కడున్న వారు వెంటనే భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు రవి వర్మ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులు ఎలాంటి భయం లేకుండా అక్కడి నుంచి తాపీగా నడుచుకుంటూ వెళ్లిపోవడం స్థానికులను భయాందోళనకు గురిచేసింది. నడిరోడ్డుపై హత్య జరగడంతో భద్రాచలంలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. హత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు. వ్యక్తిగత కక్షలా? లేక ఇతర కారణాలున్నాయా? అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పాల్వంచ కు చెందిన సజ్జ రవి భద్రాచలం పట్టణం లోనిరాజుపేట బంధువులు ఇంటికి



రావడం జరిగింది. ఈ క్రమంలో రెండు బైక్ లు స్వల్పంగా ఢీకొన్న సంఘటనలో గొడవ మొదలు అయినట్లు తెలియ వచ్చింది. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలు ఘర్షణ పడగ ముగ్గురు నుండి నలుగురికి తలలకు గాయమైనట్లు తెలియ వచ్చింది. తీవ్ర గాయాలు పాలైన సజ్జ రవి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన రవి కి ముగ్గురు (3) ఆడపిల్లలు. తండ్రి మృతితో కన్నీరు మున్నీరు పిల్లలు విలపిస్తున్నారు.

# సింగరేణిలో ప్రశాంతంగా స్థానిక పోరు

## మండలంలో 86.07 శాతం పోలింగ్



**కారేపల్లి, మహా:** గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలకు సంబంధించి సింగరేణి మండలంలో 86.07% పోలింగ్ నమోదైనట్లు మండల ఎన్నికల అధికారి ఎంపీడీవో శ్రీనివా సరావు తెలిపారు. మొత్తం ఓటర్లు 41495 గాను 35715 పోలైనట్లు ఎంపీడీవో తెలిపారు. అధికంగా మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 18359 మంది మహిళా ఓటర్లు 17356 పురుష ఓటర్లు తమ ఓటు వేశారు. గ్రామాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉదయం నుండే పోలింగ్ బూతు వద్ద చేరుకొని క్యూ కట్టారు. హైదరాబాద్ వంటి దూరపు ప్రాంతాల నుంచి కూడా ఓటర్లను గ్రామాలకు రప్పించి ఓటు వేసేలా అభ్యర్థులు కృషి చేశారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువకులు కూడా తమ ఓటు హక్కు వినియో గించుకోవడానికి ఉత్సాహంగా పోలింగ్ కేంద్రానికి తరలివచ్చారు.



సింగరేణి మండలం బజ్జ తండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమంతరావు విజయం



సింగరేణి మండలం మాదారం మేజర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజ్మీర ఉమారాణి 19 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు



రేలకాయలపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిరీష విజయం



దుబ్బ తండా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఆంగోతు మత్రు నాయక్164 మెజార్టీతో గెలుపొందారు



సింగరేణి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేదరి వీర ప్రతాప్ (టోని)282 మెజారిటీ



భాగ్యనగర్ తండా మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు హీరా లాల్ విజయం



ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరలక్ష్మి విజయం సాధించారు



సింగరేణి మండలం గుంపెల్లగూడెం కాంగ్రెస్ అభ్యర్థి గుగులోత్ కృష్ణవేణి గెలుపు



సింగరేణి మండలం మొట్లగూడెం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పాడుగు పెంటయ్య విజయం.



సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి భుక్యా రంజిత్ కుమార్ విజయం.



సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం గ్రామపంచాయతీ సీపీఐ సర్పంచ్ అభ్యర్థి కోరం కోటమ్మ విజయం.



గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి కుసం ఎల్లయ్య గెలుపొందారు



నాను నగర్ తండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ కుమారి 92 ఓట్ల మెజార్టీ



కోమట్ల గూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జయసుధ 76 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు



సింగరేణి మండలం తొడితల గూడెం స్వతంత్ర అభ్యర్థి ప్రియాంక గెలుపొందారు



విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ కూటమి అభ్యర్థి ఇస్లావత్ రాజు..31 ఓట్ల మెజార్టీ



గుట్ట కింద గుంపు సర్పంచ్ గా ఉండం రాఘవులు( కాంగ్రెస్) గెలుపు



మంగలి తండా కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వర్లు 195 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు



అప్పాయిగూడెం స్వతంత్ర అభ్యర్థిగా దండు ప్రవీణ్ 7 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు



గుంపెల్ల గూడెం కాంగ్రెస్ అభ్యర్థి గుగులోతు కృష్ణవేణి 229 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు



రేగులగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి ఈసం మోతే వీరస్వామి 50 ఓట్ల మెజార్టీ



రేగులగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి ఈసం మోతే వీరస్వామి 50 ఓట్ల మెజార్టీ



పాత కమలాపురం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తేజావత్ బాబురావు 26 ఓట్ల మెజార్టీతో



సూర్య తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ రాందాస్ గెలుపొందారు



చీమలపాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు లలిత 148 ఓట్ల మెజార్టీతో విజయం



సింగరేణి మండలం మాణిక్యారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి భుక్యా పద్మ 183 ఓట్ల మెజార్టీ



సింగరేణి మండలం పాటిమీదిగుంపు కాంగ్రెస్ అభ్యర్థి గుగులోత్ సుజాత గెలుపు



రావోజి తండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్య బాలు 200 ఓట్ల మెజార్టీ గెలుపొందారు..



పేరు పల్లె గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ పద్మావతి విజయం



గేట్ రేలకాయలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేలోతు మంగమ్మ విజయం సాధించారు



గాదెపాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముఖ్య రంజిత్ కుమార్ 204 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు




బాజు మల్లయ్య గూడెం సిపిఐ పార్టీ అభ్యర్థి కోరం కోటమ్మ విజయం సాధించారు



మోట్ల గూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాడుగు పెంటయ్య విజయం



కొమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం భద్రం 118 ఓట్ల మెజారిటీ విజయం



చిన్నమడంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మ 138 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు



సింగరేణి మండలం జేత్రాం తండ టిఆర్ఎస్ అభ్యర్థి మూడు జయంతి 113 ఓట్ల మెజార్టీ





# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత మృతి

- మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా రోడ్డుప్రమాదం..
- ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి..
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి, ఎంపీ





**కూసుమంచి, మహా:** పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామ పంచాయతీ ఏకగ్రీవానికి కృషి చేసిన నేత ఇకలేరు.. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు యడవల్లి రామిరెడ్డి మృతి చెందారు. ఆయన మృతితో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి కీలకంగా కృషి చేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి రామిరెడ్డి (55) ఇక లేరు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ఆయన బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. నాయకన్‌గూడెం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలపాలైన రామిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషాద వార్తతో పాలేరు గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

### యడవల్లి రామిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు : ఎంపీ రఘురాం రెడ్డి

**కూసుమంచి:** మండలంలోని పాలేరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి రామిరెడ్డి మృతి పట్ల ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేశారని తెలిపారు. పార్టీకి అంకితభావంతో ఉన్న నాయకుడిని కోల్పోయామని అన్నారు. ఈ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. రామిరెడ్డి తనకు ఎంతో ఆత్మీయుడని ఎంపీ చెప్పారు. ఆయన సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

### కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడు రాంరెడ్డి..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఉన్న రాంరెడ్డి పదేళ్ళ పాటు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. గత జడ్పీటీసీ ఎన్నికల్లో కూసుమంచి జడ్పీటీసీ గా తన భార్యను బరిలో నిలిపిన యడవల్లి రాంరెడ్డి గెలుపు కోసం ఎంతగానో కృషి చేశారు. పార్టీ శ్రేణులను కలుపుకుని పార్టీ అధికారంలో వచ్చేందుకు, పాలేరు అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజారిటీ వచ్చేందుకు కృషి చేశారు.

### మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

**రామిరెడ్డి మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. "నేను ఒక మంచి నాయకుడిని మాత్రమే కాదు॥% నాకు ఎంతో ఆత్మీయుడిని కోల్పోయాను. కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా నాకు కూడా ఈ మరణం తీరని విషాదాన్ని మిగిల్చింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.**

### పార్టీ కోసం అహర్నిశల కృషి

కూసుమంచి మండలంలో రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి ఆయన కృషి చేశారని, అలాగే పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల విజయానికి తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.



తెలుగుదేశం పార్టీ మద్దతుగా నిలిచిన మూడు గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు

## సింగరేణి మండలంలో ఆదిపత్యం చూపిన కాంగ్రెస్




**కారేపల్లి, మహా:** సింగరేణి మండలం లో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక్యత కనబరిచింది. మండలంలో 41 గ్రామ పంచాయతీలు ఉండగా 6 గ్రామపంచాయతీలో ఏకగ్రీవం కాగా వాటిలో కాంగ్రెస్ 3, బీఆర్ఎస్, సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్, స్వతంత్ర లు ఒక్కొక్కటి చొప్పున గెలుచుకున్నారు. మిగిలిన 35 గ్రామపంచాయతీలకు బుధవారం ఎన్నికలు జరగాయి. ఎన్నికలు జరిగిన 35 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ 27 పంచాయతీలు గెలుచుకుని ఆధిపత్యం సాధించింది. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు రెండు చోట్ల విజయం సాధించగా టిఆర్ఎస్ ఒకటి, సీపీఐ ఒకటి, స్వతంత్ర అభ్యర్థుల నలుగురు విజయం సాధించారు.

### బాజుమల్లాయిగూడెంలో టాస్ ద్వారా వార్డు ఎన్నిక

**బాజుమల్లాయిగూడెం పంచాయతీ ఒకటో వార్డు లెక్కింపు ఉత్కంఠంగా సాగింది ఈ వార్డులో సిపిఎం అభ్యర్థి కొండం నాగమణి, సిపిఐ అభ్యర్థి గోనే స్వర్ణమంజరి ఇద్దరికి సమానంగా 46 ఓట్లు రావడంతో ఎన్నికల అధికారి టాస్ వేశారు. దీనిలో సిపిఐ అభ్యర్థి గోనె స్వర్ణమంజరిని విజయం వరించింది.**

## పబ్లిక్‌లో ఫారెస్ట్ అధికారి ధూమపానం



**అశ్వారావుపేట, మహా :** చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వ అధికారి స్వయంగా చట్టాన్ని ఉల్లంఘించటం అశ్వారావుపేటలో తీవ్ర దుమారం రేపింది. పట్టణ పరిధిలోని జనసంచారం ఎక్కువగా ఉండే పబ్లిక్ ప్రదేశంలో, మహిళలు మరియు చిన్నారులు సమీపంలో ఉన్నప్పటికీ ఒక ఫారెస్ట్ అధికారి బహిరంగంగా సిగరెట్ తాగుతూ కనిపించటం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలించింది. పబ్లిక్ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమన్న విషయం సర్వజన సత్యమే. అయినప్పటికీ, ఆ నిబంధనలను అమలు చేయాల్సిన బాధ్యత ఉన్న అధికారే వాటిని తుంగలో తొక్కడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. చట్టాన్ని కాపాడేవారే చట్టాన్ని కాళ్లకింద నలిపితే, సామాన్య ప్రజలకు న్యాయం ఎక్కడ దొరుకుతుంది? అనే ప్రశ్న స్థానికుల్లో గట్టిగా వినిపిస్తోంది. అటవీ శాఖ అధికారుల బాధ్యతలు అడవుల సంరక్షణకే పరిమితం కాకుండా, పర్యావరణ పరిరక్షణ, ప్రజల్లో అవగాహన కల్పించడమూ ముఖ్యమైన భాగమే. అలాంటి శాఖకు చెందిన అధికారి పబ్లిక్‌లో ధూమపానం చేయటం ద్వారా శాఖ గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, యువతకు తప్పుడు సంకేతం ఇస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనకు సంబంధించిన ఆచరణ నియమావళిని లెక్కచేయకపోవడం వల్ల శాఖ ప్రతిష్ఠ మసకబారుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం అన్నది కేవలం కాగితాలకే పరిమితమైతే, చట్టాలపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులే నియమాలను పాటించకపోతే, సామాన్యుల నుంచి క్రమశిక్షణ ఆశించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నను వారు లేవనెత్తుతున్నారు. అడవులు, ప్రకృతి, ఆరోగ్యం గురించి అవగాహన కల్పించాల్సిన అటవీ శాఖకు చెందిన అధికారి ఇలాంటి ప్రవర్తన ప్రదర్శించటం విరుద్ధ భావనకు దారి తీస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని శాఖాపరమైన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# అనర్హత కేసులో ఎమ్మెల్యే తెల్లంకు భారీ ఊరట

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పు వెల్లడి
- ఆనందంలో ఎమ్మెల్యే తెల్లం వర్గీయులు
- ఇప్పట్లో భద్రాచలానికి ఉప ఎన్నిక లేనట్లే?



**మహా,భూర్గంపాడు(భద్రాచలం):** ఫిరాయింపు ఎమ్మెల పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు అంశంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారంకీలక తీర్పు వెల్లడించారు. బీఆర్ఎస్ తరఫున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి కాంగ్రెస్‌లోకి ఫిరాయింపు చర్యలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని స్పీకర్ తేల్చిచెప్పారు. ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి ఫిరాయించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని, అందువల్ల వారిపై అనర్హత వేటు వేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేయాలంటూ స్పీకర్ కార్యాలయానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు చేసిన పిటిషన్లను తోసిపుచ్చారు. పిటిషన్ల తరఫున వాదించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, వారి న్యాయవాదుల వాదనలతో స్పీకర్ కార్యాలయం ఏకీభవించలేదు. పార్టీ ఫిరాయించారని పేర్కొంటున్న ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడం కుదరదని స్పీకర్ స్పష్టం చేశారు. మొత్తం పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల పై బీఆర్ఎస్ నుంచి ఫిర్యాదులు రాగా అందులో ఐదుగురిపై విచారణను పూర్తి చేసిన స్పీకర్ కార్యాలయం ఐదుగురికి బిగ్ రిలీఫ్ ఇచ్చింది.ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, ప్రకాశ్‌గౌడ్‌లపై అనర్హత వేటు వేయడం కుదరదని స్పీకర్ స్పష్టం చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ఎమ్మెల్యే అనర్హత సంబంధించి అనుకూల తీర్పు రావడంతో ఎమ్మెల్యే అనుచరులు ఆనందంలో మునిగి తేలారు. భద్రాచలం కి ఇప్పట్లో ఉప ఎన్నిక లేనట్లే అని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.

# ముగ్గురు మొనగాళ్లు

- ముచ్చటగా మూడు విడతలు
- విపక్షాలను ఉతికి ఆరేసిన మంత్రుల త్రయం!
- కంచుకోటలో కారుకు క్రాష్ ల్యాండింగ్..
- ఎర్రజెండా అడ్డాలో హస్తం జోరు.
- పొత్తుల లెక్కలు తేలాయి.. పల్లె తీర్పు తేటతెల్లమైంది!



**ఖమ్మం బ్యూరో, మహా:** ఖమ్మం గడ్డ రాజకీయంగా ఎప్పుడూ ఒక అగ్నిపర్వతం. ఎప్పుడు ఎటువైపు పేలుతుందో ఎవరూ ఊహించలేరు. కానీ ఈ పంచాయతీ ఎన్నికల ఫలితాలు మాత్రం ఒక రాజకీయ విస్ఫోటనాన్ని తలపించాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా చర్చించుకునేలా కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. ఇది కేవలం సర్పంచ్ ఎన్నిక కాదు.. రాబోయే అసలు సిసలు రాజకీయ కురుక్షేత్రానికి సెమీఫైనల్. పల్లె ఓటరు నాడి పట్టుకోవడంలో ప్రతిపక్షాలు ఘోరంగా విఫలమవ్వగా, అధికార కాంగ్రెస్ తన వ్యూహాలతో విపక్షాల పునాదులను కదిలించింది.

### ఖమ్మం రాజకీయం.. కాంగ్రెస్ ఏకపక్షం!

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు విడతలుగా జరిగిన పంచాయతీ సమరంలో కాంగ్రెస్ పార్టీ అప్రతిహత విజయాన్ని అందుకుంది. మొదటి విడతలో 222 పంచాయతీలను కైవసం చేసుకుని బోణి కొట్టిన హస్తం పార్టీ, రెండో విడతలో 195 స్థానాలతో తన జోరును కొనసాగించింది. ఇక నేడు జరిగిన మూడో విడతలోనూ అదే దూకుడును ప్రదర్శిస్తూ సుమారు 210 కి పైగా స్థానాల్లో ఆధిక్యాన్ని సాధించింది. అంటే మొత్తం మూడు విడతల్లో కలిపి సుమారు 627 పంచాయతీల్లో కాంగ్రెస్ జెండా ఎగిరింది. మరోవైపు గతంలో పల్లెలను ఏలిన బీఆర్ఎస్ పార్టీ కేవలం 201 స్థానాలకే పరిమితమై కుదేలైంది. కమ్యూనిస్టులు తమ ఉనికిని కాపాడుకుంటూ 95 స్థానాల్లో విజయం సాధించగా, స్వతంత్రులు, ఇతరులు 97 చోట్ల విజయం సాధించారు. ఈ ఫలితాలను నిశితంగా పరిశీలిస్తే జిల్లా రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయిందని అర్థమవుతోంది. మధిర గడ్డపై భట్టి విక్రమార్క తన పట్టును నిరూపించుకోగా, పాలేరు మరియు వైరాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన మార్క్ రాజకీయాలను ప్రదర్శించారు. సత్తుపల్లి మరియు ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన అనుభవాన్ని రంగరించి ప్రత్యర్థులకు చుక్కలు చూపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన తండాలు సైతం ఈసారి అధికార పార్టీ వైపు మొగ్గు చూపడం గమనార్హం. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో ఏకగ్రీవాల సంఖ్య పెరగడం, అవి కూడా మెజారిటీ కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లడం ఆ పార్టీ బలానికి నిదర్శనం.

### ఎవరూ ఊహించని రాజకీయ మలుపు!

ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ఇది ఒక పెను మార్పు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పంచాయతీల్లోనూ పునరావృతం కావడం విశేషం. బీఆర్ఎస్ పార్టీకి ఈ ఫలితాలు ఒక హెచ్చరిక లాంటివి. క్షేత్రస్థాయిలో కేడర్ మొత్తం కాంగ్రెస్ వైపు వలస వెళ్లడం, గ్రామాల్లో అభ్యర్థులను నిలబెట్టే నాథుడు లేకపోవడం గులాబీ పార్టీని చావుదెబ్బ కొట్టింది. విశ్లేషకులు ఊహించిన దానికంటే ఎక్కువగా కాంగ్రెస్ వ్యూహం పారింది. ముఖ్యంగా గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు మహిళా ఓటర్లను కట్టిపడేశాయి. అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కమ్యూనిస్టుల కంచుకోటలుగా భావించే గ్రామాల్లో కూడా హస్తం పార్టీ అభ్యర్థులు జెండా పాతడం. ఇది కేవలం ప్రభుత్వ వ్యతిరేకత లేకపోవడమే కాదు, క్షేత్రస్థాయిలో మంత్రులు చేసిన 'మైక్రో లెవల్' మేనేజ్‌మెంట్ ఫలితం. ఆర్థికంగా బలంగా ఉన్న అభ్యర్థులను రంగంలోకి దించడం, ప్రత్యర్థి పార్టీల బలాబలాలను ముందే అంచనా వేసి చెక్ పెట్టడంలో మంత్రుల త్రయం సఫలమైంది. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ట్రెండ్ కొనసాగితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విపక్షాలు కనుమరుగైనా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.

# హస్తం హవా

**ఖమ్మం బ్యూరో, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా.. తెలంగాణ రాజకీయాల్లో ఎప్పుడూ ఒక ప్రత్యేక అధ్యాయం. చైతన్యానికి మారుపేరైన ఈ గడ్డపై జరిగిన మూడో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ విశ్లేషకుల అంచనాలను సైతం తలకిందులు చేశాయి. కల్లూరు కంచుకోటల నుండి వేంసూరు పొలిమేరల వరకు, సత్తుపల్లి సంబరాల నుండి ఏన్కూరు ఏకపక్ష తీర్పుల వరకు.. ప్రతి గ్రామం ఒక సరికొత్త చరిత్రను లిఖించింది. అధికార పీఠంపై ఉన్న కాంగ్రెస్ పార్టీ తన పట్టును కేవలం నిలుపుకోవడమే కాకుండా, ప్రతిపక్షాల కోటలను బద్దలు కొడుతూ విజయకేతనం ఎగురవేసింది. ఓటరు దేవుడు ఇచ్చిన ఈ తీర్పు రాబోయే కాలంలో జిల్లా రాజకీయాలను ఏ దిశగా నడిపించబోతుందో స్పష్టం చేస్తోంది. ఈ పంచాయతీ ఎన్నికల ఫలితాలు జిల్లాలో అధికార పార్టీకి తిరుగులేని బలాన్ని ఇచ్చాయి. ముఖ్యంగా సంక్షేమ పథకాలు, స్థానిక నాయకత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకం ఈ విజయానికి పునాది వేసింది. పల్లె ఓటరు ఇచ్చిన ఈ క్లియర్ కట్ మెసేజ్‌తో ఖమ్మం రాజకీయాల్లో ఇప్పుడు 'హస్తం' హవానే నడుస్తోంది. లిలికల్లూరు మండలంలో మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ కైవసం చేసుకున్నాయి. బత్తులపల్లిలో ఉషారాణి (కాంగ్రెస్), చెన్నూరులో శ్రీనివాసరావు (బీఆర్ఎస్), గోకవరంలో మురళీకృష్ణ (బీఆర్ఎస్), చంద్రపట్లలో విజయలక్ష్మి (బీఆర్ఎస్), పోచారంలో ధనమ్మ (బీఆర్ఎస్) విజయం సాధించారు. నారాయణపురం నుండి వెంకటేశ్వరరావు, కోర్లగూడెం నుండి జ్యోతి స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందారు. లక్ష్మీపురంలో రవీంద్రబాబు (కాంగ్రెస్), లింగాలలో కృష్ణయ్య (బీఆర్ఎస్), ముగ్గువెంకటాపురంలో స్వరాజ్యలక్ష్మి (ఇతరులు), మర్లపాడులో చిన్నికృష్ణ (బీఆర్ఎస్), ముచ్చవరంలో కోటమ్మ (కాంగ్రెస్), ఓబులరావు బంజర్‌లో అనురాధ (కాంగ్రెస్) గెలిచారు. పాయాపురంలో శ్రీనివాసరావు (బీఆర్ఎస్), పెద్దకోరుకొండిలో నాగమణి (కాంగ్రెస్), పేరువంచలో కేసర నిర్మల (కాంగ్రెస్), రఘునాథగూడెంలో సుధారాణి (కాంగ్రెస్), తాల్లూరులో వెంకటకృష్ణ (బీఆర్ఎస్), వెన్నవల్లిలో లక్ష్మి (బీఆర్ఎస్), యజ్ఞనారాయణపురంలో సుజాత (బీఆర్ఎస్), ఎర్రబోయినపల్లిలో శ్రీనివాసరావు (బీఆర్ఎస్) విజేతలుగా నిలిచారు. పెనుబల్లి మండలంలో ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. అడవిమల్లెలలో లీలావతి (బీఆర్ఎస్), బయన్నగూడెంలో సత్యవతి (కాంగ్రెస్), బ్రహ్మలకుంటలో తులసమ్మ (ఇతరులు), చింతగూడెంలో భవాని (కాంగ్రెస్), చౌడవరం (కె)లో చంద్రవతి (కాంగ్రెస్), గణేష్‌పాడులో ముంగ (కాంగ్రెస్), గంగాదేవిపాడులో రాధాకృష్ణ (కాంగ్రెస్) విజయం సాధించారు. కండిమల్లవారి బంజర్‌లో రాంబాబు (బీఆర్ఎస్), పాత కారాయిగూడెంలో వెంకటేశ్వరరావు (కాంగ్రెస్), కరాలపాడులో తేజశ్రీ (కాంగ్రెస్), కొండ్రుపాడులో వెంకటేశ్వరరావు (కాంగ్రెస్), కొత్త కారాయిగూడెంలో తిరుపతమ్మ (బీఆర్ఎస్), కొత్త లంకపల్లిలో వెంకటేశ్వరరావు (కాంగ్రెస్) గెలుపొందారు. లంకపల్లిలో రాజచంద్రశేఖర్ (కాంగ్రెస్), కుప్పెనకుంట్లలో వెంకటేశ్వరరావు (కాంగ్రెస్), మండలపాడులో రమేష్ (బీఆర్ఎస్), పార్థసారథిపురంలో ఆదినారాయణ (కాంగ్రెస్), పాత అగ్రహారంలో మోదె కాంతమ్మ (కాంగ్రెస్), పాత కుప్పెనకుంట్లలో రమాదేవి (కాంగ్రెస్), పెనుబల్లిలో పాపా (బీఆర్ఎస్), రామచంద్రాపురంలో రిజ్వానా (కాంగ్రెస్), రామచంద్రావు బంజర్‌లో హైమావతి (బీఆర్ఎస్), సూరయ్యబంజర్ తండాలో వీరన్న (కాంగ్రెస్), తేకులపల్లిలో శ్రీశైలజ (కాంగ్రెస్), తెలగవరం (కె)లో రామకృష్ణమరాజు (కాంగ్రెస్), తాళ్లపెంటలో శారద (బీఆర్ఎస్), తుమ్మలపల్లిలో బుద్ధయ్య (కాంగ్రెస్), యజ్ఞబంజర్‌లో రాంబాబు (కాంగ్రెస్), ఎరుగుట్ల నుండి శిరీష (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు. సత్తుపల్లి మండలంలో కాంగ్రెస్ హవా కొనసాగింది. గంగారం గ్రామంలో రేవతి (కాంగ్రెస్), నారాయణపురంలో తేళ్లూరి లక్ష్మి (కాంగ్రెస్), కిష్టాపురం గ్రామంలో భానుప్రకాష్ (బీఆర్ఎస్), బేతుపల్లిలో రాజేంద్రప్రసాద్ (కాంగ్రెస్), బుగ్గపాడులో రోజా లక్ష్మి (బీఆర్ఎస్), చెరుకుపల్లిలో బాబూరావు (కాంగ్రెస్), గౌరిగూడెంలో అనూష (కాంగ్రెస్), కాకర్లపల్లిలో మారేశ్వరరావు (కాంగ్రెస్), కిష్టారంలో రాజేశ్వరి (కాంగ్రెస్), కొత్తూరులో శ్రీనివాసరావు (కాంగ్రెస్), పాకలగూడెంలో సునీత (కాంగ్రెస్), రామగోవిందపురంలో మౌనిక రెడ్డి (కాంగ్రెస్), రామనగరంలో వెంకటమ్మ (కాంగ్రెస్), రేగళ్లపాడులో రవీంద్ర (బీఆర్ఎస్), రేజర్లలో భీమిరెడ్డి అరుణ (కాంగ్రెస్), రుద్రాక్షపల్లిలో నాగేంద్రబాబు (కాంగ్రెస్), సదాశివుని పాలెంలో దుర్గ (కాంగ్రెస్), సిద్దారంలో మధు (బీఆర్ఎస్), తాళ్లమడలో వంశీ (బీఆర్ఎస్), తుంబురులో వీరబాబు (కాంగ్రెస్), యాతాలకుంటలో ఈశ్వరి (కాంగ్రెస్) విజేతలుగా నిలిచారు. తల్లాడ మండలంలో అంబేద్కర్ నగర్‌లో ఇందిర (కాంగ్రెస్), అన్నారగూడెంలో ప్రభాకర్ రావు (బీఆర్ఎస్), బాలపేటలో ధనలక్ష్మి (బీఆర్ఎస్), బస్వపురంలో హైమావతి (ఇతరులు), బిల్లుపాడులో కృష్ణవేణి (కాంగ్రెస్), గొల్లగూడెంలో ఉమాదేవి (బీఆర్ఎస్), గోపాలపేటలో సుధారాణి (కాంగ్రెస్), కలకోడిమలో సుమతిబాయి (సిపిఎం), కేశ్వాపురంలో మాధవరావు (బీఆర్ఎస్), కొడవటమెట్టులో తిరుమలరావు (కాంగ్రెస్), కొత్త వెంకటగిరిలో వెంకటేశ్వరరావు (కాంగ్రెస్), కుర్నపల్లిలో శేషమ్మ (కాంగ్రెస్), లక్ష్మీపురంలో అచ్చమ్మ (కాంగ్రెస్), మల్కూరుతండాలో సౌందర్య (కాంగ్రెస్), ముంగాపురంలో నాగ నర్సింహారావు (కాంగ్రెస్), మిట్టపల్లిలో స్వప్న (కాంగ్రెస్), ముద్దునూరులో రామ్మోహన్ రెడ్డి (కాంగ్రెస్), నూతనకల్‌లో శ్రీదేవి (కాంగ్రెస్), రామానుజవరంలో వెంకట కృష్ణవేణి (కాంగ్రెస్), రంగంబంజర్‌లో డి.శ్రీనివాసరావు (కాంగ్రెస్), తెలగవరంలో కాలోజీ (కాంగ్రెస్), వెంగన్నపేటలో మౌనిక (కాంగ్రెస్), మల్లవరంలో కిరణ్ కుమార్ (కాంగ్రెస్), రామచంద్రాపురంలో రామారావు (కాంగ్రెస్), పినపాకలో శ్రీనివాసరావు (కాంగ్రెస్), రేజర్లలో రాధ (బీఆర్ఎస్) గెలుపొందారు. వేంసూరు మండలంలో అడవిసర్వపాడు నుండి జములారావు (బీఆర్ఎస్), అమ్మపాలెంలో ప్రసన్న (కాంగ్రెస్), చిన్నముల్లెలలో ధనలక్ష్మి (బీఆర్ఎస్), చౌడవరంలో అంజమ్మ (బీఆర్ఎస్), చౌడవరంతండాలో రాము (కాంగ్రెస్), దుద్దెపూడిలో అనసూయ (బీఆర్ఎస్), జయలక్ష్మీపురంలో శ్రీనివాసరావు (కాంగ్రెస్), కల్లూరుగూడెంలో వసంతలక్ష్మి (కాంగ్రెస్), కందుకూరులో వెంకట్ రెడ్డి (బీఆర్ఎస్), కొండీగట్లముల్లెలలో రజని (కాంగ్రెస్), కుంచపర్తిలో స్పందన (కాంగ్రెస్), లచ్చన్నగూడెంలో చక్రధరరావు (బీఆర్ఎస్), లింగపాలెంలో రమేష్ (బీఆర్ఎస్), పల్లెవాడలో పాట్లపల్లి శ్రీదేవి (కాంగ్రెస్), రామన్నపాలెంలో కృష్ణకుమారి (బీఆర్ఎస్), రాయుడుపాలెంలో ఇందిరమ్మ (కాంగ్రెస్), శంభునిగూడెంలో నర్సింహారావు (సిపిఎం), వేంసూరులో ఫక్రుద్దీన్ (కాంగ్రెస్), యర్రగుంటలో చిలకా వసంతం (కాంగ్రెస్), వైఎస్ బంజర్ నుండి రంగారెడ్డి (కాంగ్రెస్), మొద్దులగూడెంలో శోభనాచలం (బీఆర్ఎస్), మర్లపాడులో కే. ఆంద్రయ్య (కాంగ్రెస్) విజయం సాధించారు. ఏన్కూరు మండలం ఏకపక్షంగా కాంగ్రెస్ వైపు నిలిచింది. బద్రుతండాలో లక్ష్మణ్ (కాంగ్రెస్), భగవాన్ నాయక్ తండాలో మణి (కాంగ్రెస్), బురదరాఘవాపురంలో రాణి (కాంగ్రెస్), గంగులనాచారంలో లక్ష్మి (కాంగ్రెస్), గార్లఒడ్డులో నర్సి (కాంగ్రెస్), హిమమన్నగర్లో సరోజ (కాంగ్రెస్), జన్నారం ఎస్టీ కాలనీలో మణి (కాంగ్రెస్), కోదండరామాపురంలో సైదమ్మ (కాంగ్రెస్), మేడేపల్లిలో స్వాతి (కాంగ్రెస్), మూలపోచారంలో లలిత (కాంగ్రెస్), పికెబంజర్‌లో ప్రమీల (కాంగ్రెస్), రాజలింగాలలో నవీన్ (కాంగ్రెస్), రాయమాధారంలో సోని (కాంగ్రెస్), రేపల్లెవాడలో సురేష్ (కాంగ్రెస్), సూర్యతండాలో రామకోటి (కాంగ్రెస్), యర్రబోడు తండాలో లలిత (కాంగ్రెస్) గెలిచారు. బీఆర్ఎస్ నుండి కేశుపల్లిలో వెంకటేశ్వర్లు, శ్రీరామగిరిలో సాంబయ్య, తిమ్మరావు పేటలో సుమలత విజయం సాధించగా, టీఎల్ పేటలో ప్రవీణ్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. సింగరేణి మండలంలో ఫలితాలను పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. భాగ్యనగర్ తండా (హీరాలాల్), బట్యాతండా (హనుమంతరావు), చీమలపాడు (లలిత), చిన్నముడిపల్లి (పద్మ), దుబ్బతండా (అంగోతు ముత్తు), గాదేపాడు (రంజిత్ కుమార్), గేట్ రేలకాయలపల్లి (ముంగమ్మ), గేట్ ఆరెపల్లి (ఎల్లయ్య), గిడ్డవారిగూడెం (వెంకటేశ్వర్లు), గుంపెళ్లగూడెం (పుష్పవేణి), గుట్టుక్రిందగుంపు (రాఘవులు), కొత్త కమలాపురంలో (సులోచన), కోలుట్లగూడెంలో (జయసుధ) వంటి అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. స్వతంత్ర అభ్యర్థులు అప్పాయిగూడెం (ప్రవీణ్), బొటియాతండా (తులసియా), గంగారంతండా (కిరణ్ కుమార్), సీతారాంపురం (కిషోర్), తొడితెలగూడెం (ప్రియాంక), తేకులగూడెంలో (సందీప్) విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థులు జైత్రంతండా (జయంతి), కొత్త తండా (మంగీలాల్)లో విజయం సాధించగా, బొజ్జముల్లాయిగూడెంలో బొమ్మ (సిపిఎం) గెలుపొందారు.

### లక్ష్మీదేవిపల్లి మండలం...

అనిసెట్టిపల్లి – వీరబాబు (సిపిఐ), అశోక్ నగర్ కాలనీ – దేవి (సిపిఐ), బంగారుచలక – ఉమామహేశ్వరి (సిపిఐ), బావుజీతండా – హరిరాం (కాంగ్రెస్), బొజ్జలగూడెం – మమత (కాంగ్రెస్), చాతకొండ (ఆర్) – విజయ్ (సిపిఐ), దుడియాతండా – రమేష్ (కాంగ్రెస్), ఎదురుగడ్డ – అరుణ్ (కాంగ్రెస్), గడ్డిగుట్ట – సంతోష్ (కాంగ్రెస్), గట్టుమళ్ల – కనకరాజు (బీఆర్ఎస్), హేమాజీ కాలనీ – ప్రేమచందర్ (సిపిఐ), హరియాతండా – బుజ్జి (కాంగ్రెస్), హేమచంద్రాపురం – అంజలి (సిపిఐ), కారుకొండ – భారతి (కాంగ్రెస్), కొత్త చింతకుంట – అరుణ (కాంగ్రెస్), లాలూ తండా – హరిరాం (సిపిఐ), లక్ష్మీదేవిపల్లి – అనిత (కాంగ్రెస్), లక్ష్మీపురం – మౌనిక (సిపిఐ), లోతువాగు – కల్యాణ్ (సిపిఐ), మైలారం – లక్ష్మణ్ బాపూజీ (సిపిఐ), ప్రశాంత్ నగర్ – లైలా (కాంగ్రెస్), పునుకుదుచెలక – రాంబాబు (సిపిఐ), రేగళ్ళ – లక్ష్మి (కాంగ్రెస్), రేగళ్ళపాడు తండా – పూర్ణచందులాల్ (కాంగ్రెస్), సంజయ్ నగర్ – బాలకృష్ణ (కాంగ్రెస్), సతివారిగూడెం – విజయభాస్కర్ (కాంగ్రెస్), సీతారాంపురం – జేబు (సిపిఐ), శేషగిరి నగర్ – కృపా రేవల్ (ఇతరులు), శ్రీనగర్ కాలనీ – రాణి (కాంగ్రెస్), తెలగరామవరం – జానీ (కాంగ్రెస్), వేపలగడ్డ – సీవ (కాంగ్రెస్).

### గుండాల మండలం...

దామరతోగు - కృష్ణారావు (కాంగ్రెస్), కాచినపల్లి - కిషన్ (ఇతరులు), లింగగూడెం - సీహెచ్ వెంకటేశ్వర్లు (ఇతరులు), మామకన్ను - రజిత (ఇతరులు), ముత్తాపురం - రాధ (ఇతరులు), పడుగోనిగూడెం - సంజీవరావు (కాంగ్రెస్), రోళ్లగడ్డ - మంగమ్మ (బీఆర్ఎస్), సాయనపల్లి - కృష్ణవేణి (కాంగ్రెస్), శెట్టిపల్లి - వసంతరావు (కాంగ్రెస్), శంభునిగూడెం - సుమలత (కాంగ్రెస్), గుండాల - సీతారాములు (ఇతరులు).

### జూలూరుపాడు మండలం...

అనంతారం - రమేష్ (కాంగ్రెస్), అన్నపురెడ్డిపల్లి - ప్రసాద్ (కాంగ్రెస్), బేతాలపాడు - సునిత (బీఆర్ఎస్), భోజ్యా తండా - ద్వాలీ (కాంగ్రెస్), చింతల తండా - పద్మ (కాంగ్రెస్), గాంధీనగర్ - మంగులాల్ (కాంగ్రెస్), గుండెపూడి - అరుణ (కాంగ్రెస్), గుండ్లేపల్లి - చంద్రబాబు (కాంగ్రెస్), గురవాయి తండా - భూక్యా లక్ష్మి (కాంగ్రెస్).

### చుంచుపల్లి మండలం...

చుంచుపల్లి - కిరణ్ (కాంగ్రెస్), గట్టుగూడెం - రజిత (కాంగ్రెస్), కొత్తగూడెం - రాంబాబు (సిపిఐ), మారుతీనగర్ - స్వప్న (కాంగ్రెస్), పెనగడప - లక్ష్మి (బీఆర్ఎస్), రామాంజనేయ కాలనీ - సత్తయ్య (కాంగ్రెస్), విద్యానగర్ - రాధిక (కాంగ్రెస్).

### సుజాతనగర్ మండలం..

8 ఇంక్లైన్ (హెడ్ క్వార్టర్) - అరుణ (సిపిఐ), బేతంపూడి రైల్వేస్టేషన్ - వంకుడోత్ శ్రీకాంత్ (కాంగ్రెస్), గరిబేట - పూసం దివ్యతేజ (కాంగ్రెస్), జమ్లా తండా - శారద (కాంగ్రెస్), కోయగూడెం - మాలోత్ రాంనాథం (సిపిఐ), మాలగూడెం - నాగలక్ష్మి (కాంగ్రెస్), కొత్త అంజనాపురం - రామారావు వజ్జ (కాంగ్రెస్), పాత అంజనాపురం - యెట్టి నిర్మల (కాంగ్రెస్), సర్వారం - సునిత భూక్యా (కాంగ్రెస్), సీతంపేట - గరిక ఉపేందర్ (సిపిఐ), సీతంపేట బంజర - గుగులోత్ జానకిరాం (కాంగ్రెస్), సింగభూపాలెం - కిన్నెర వెంకన్న (కాంగ్రెస్), రాఘవాపురం - గరిక సీతాలక్ష్మి (కాంగ్రెస్).

### ఆళ్లపల్లి మండలం...

అడవిరామారం - సూర్యకాంత (కాంగ్రెస్), ఆళ్లపల్లి - సుస్మిత (కాంగ్రెస్), అనంతోగు - వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), బోడాయికుంట - శ్రావణి (కాంగ్రెస్), దొంగతోగు - పాపారావు (బీఆర్ఎస్), మర్రోడు - రమాదేవి (కాంగ్రెస్), నడిమిగూడెం - సంధ్యకుమారి (కాంగ్రెస్), పాతూరు - రుక్మిణి (బీఆర్ఎస్), పెద్ద వెంకటాపురం - ఉమ (సిపిఐ), రాఘవాపురం - రామనరసయ్య (కాంగ్రెస్), రామానుజగూడెం - చంద్రశేఖర్ (కాంగ్రెస్), రాయపాడు - చిన్న పాపయ్య (కాంగ్రెస్).